## కార్యకర్తలే నా బలగం

- సమిష్టి కృషితో భారీ మెజార్టీ సాధిస్తాం
- వచ్చే ఏడాది పాలమూరు ప్రాజెక్టు నీళ్లు
- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెంరామ్మోహన్‌రెడ్డి

ఊట్కూర్, అక్టోబర్ 26: నియోజకవర్గ ప్రజలే నా బంధుత్వం..పార్టీ కార్యకర్తలే నా బలగమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సింగారం క్రాస్‌రోడ్డులోని పార్టీ కార్యాలయంలో గురువారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరై మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేందుకు చేయూతనందించిన సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ప్రజల దీవెన, కార్యకర్తల సమిష్టి కృషితో నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ మెజార్టీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజా సేవకే అంకితమైన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి భారీ మెజార్టీ అందించాలని ఎమ్మెల్యే సతీమణి చిట్టెం సుచరిత కోరారు. కార్యక్రమం లో జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పార్టీలో చేరిక..

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధికి ఆకర్షితులై మండలకేంద్రానికి చెందిన పీజీ విద్యార్థి సౌమ్య గురువారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, సతీమణి సుచరితారెడ్డి, పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి ఆంజనేయగౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

## పేదల సంక్షేమానికి పాటుపడేది బీఆర్‌ఎస్సే

- జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), అక్టోబర్ 26: పేదల సంక్షేమం కోసం అహర్నిషలు పాటు పడుతున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆమె కౌకుంట్ల, చిన్న చింతకుంట మం డల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాల్లో పర్యటించి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కోట రాము, పీఏసీసీఎస్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆల సతీమణి ఇంటింటి ప్రచారం



మదనాపురం మండలంలో ప్రచారం చేస్తున్న ఆల మంజుల

భూత్పూర్,అక్టోబర్26: ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల గురువారం మండలంలోని సూక్యతండా, గెంద్యతండా, లోక్య తండా, పోతుగుట్ట తండాల్లో ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారానే రాజ్యాధికారం దిక్కిందన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డిని మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాలకోటి, బీఆర్‌ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, మనెమోని సత్యనారాయణ, రమేశ్‌చందర్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

### మదనాపురంలో...

మదనాపురం, అక్టోబర్ 26 : మండలంలోని నెలివిడి తండా, నర్సింగాపురం తండా, కొన్నూరు తండా, దుప్పల్లి తండా, రామన్‌పాడు తండాల్లో మండల నాయకులతో కలిసి ఆల మంజుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, మార్కెట్ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి, మండలాధ్యక్షురాలు అనురాధ, యాదగిరి పాల్గొన్నారు.

# రైతుల పొట్టకొట్టేందుకు కాంగ్రెస్ యత్నం

- అందుకే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు
- తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారు
- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- మక్తల్, దేవరకద్ర నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మల దహనం



భూత్పూర్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మక్తల్‌టౌన్, అక్టోబర్ 26: రైతుల పొట్టకొట్టేందుకు కాంగ్రెస్‌పార్టీ యత్నిస్తున్నదని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందరాదనే లక్ష్యంతో పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్‌చార్జి మానిక్‌రావ్ ఠాగూర్ బృందం రైతుబంధు, రైతు బీమా, దళితబంధు, గృహలక్ష్మి వంటి పథకాలను వెంటనే నిలిపి వేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ గురువారం ఎమ్మెల్యే తన నివాసంలో మక్తల్ ఎన్నికల ఇన్‌చార్జ్, తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశాన్ని 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల గోస ఏనాడు పట్టించుకోలేదన్నారు. వ్యవసాయాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు పథకం అమలు చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను నట్టేట ముంచాలనే లక్ష్యంతో వాటిని నిలిపి వేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి, రైతులనోట మట్టికొట్టాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో భూస్థాపితం చేయాలని కోరారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీకి రోజు రోజుకూ పెరుగుతున్న ప్రజల మద్దతును చూసి కాంగ్రెస్ ఓటమి భయంతో సంక్షేమ పథకాలను నిలిపి వేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిందన్నారు. సమావేశంలో రైతుబంధు సమితి సభ్యు రాలు చిట్టెం సుచరితారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌గుప్తా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, నాయకులు మారుతీగౌడ్, షాలం,శంషొద్దీన్, మల్‌రెడ్డి, మైమూద్, వల్లంపల్లి మధు, నేతాజీ, నర్సింహ, కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం

మాగనూర్, అక్టోబర్ 26: రైతు బంధు పథకాన్ని నిలిపి వేయాలంటూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం మండలంలోని బైరంపల్లి గ్రామ రైతులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటయ్య, సర్పంచ్ మంజులా రాఘవేంద్ర, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ వెంకటరెడ్డి,రైతులు రఘు, రాఘవేంద్ర, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణలో...

కృష్ణ, అక్టోబర్ 26 : మండలంలోని గుడెబల్లూర్ ప్రధాన రాహదారిపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో రైతులు తిమ్మప్ప, అమరేశ్, ఆంజనేయులు, మహదేవప్ప, సురేశ్, రవి, వెంకటేశ్, శంకరప్ప, శివప్ప, మోనేశ్, శంకర్, దేవేంద్రప్ప, వెంకటప్ప, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

### అమరచింతలో...

అమరచింత, అక్టోబర్ 26: తమ మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తెలంగాణ ప్రజలు నమ్మడం లేదని భావించిన కాంగ్రెస్ నాయకులు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న రైతుబంధు, దళిత బంధు పథకాలను నిలిపి వేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని అమరచింత మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌సింగ్, రైతు బంధుసమితి మండల అధ్యక్షుడు చుక్క అశిరెడ్డి గురువారం విలేకరుల సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్, పట్టణాధ్యక్షుడు నర్సింహులు గౌడ్, మున్సిపాల్ కౌన్సి లర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### ఆత్మకూరులో...

ఆత్మకూరు, అక్టోబర్ 26: బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి యాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, పీఏసీసీఎస్ అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, లక్ష్మికాంత్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### దేవరకద్ర నియోజకవర్గంలో...

దేవరకద్ర, అక్టోబర్ 26: రైతు బంధు పథకాన్ని వెంటనే నిలిపి వేయాలంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పిలుపు మేరకు మండల బీఆర్‌ఎస్ నాయకులు గురువారం ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ అని వచ్చే ఎన్నికల్లో ఆపార్టీకి తగిన బుద్ధిచెప్పాలని రైతులకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రైతుబంధు మం డల అధ్యక్షుడు కొండారెడ్డి, సహకార సంఘం చైర్మన్ డోకూర్ నరేందర్‌రెడ్డి, మండల కో ఆప్షన్ ఖదీర్ పాషా, పట్టణ అధ్యక్షుడు బాలరాజు, నాయకులు శివానంద్, సత్యంసాగర్, యుగేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కుర్వరాము, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### చిన్నచింతకుంటలో...

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), అక్టోబర్ 26: ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కోట రాము ఆధ్వర్యంలో రైతులు బండర్‌పల్లి చౌరస్తాలో ఉత్తం కుమార్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, కురుమూర్తి ఆలయ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, రైతుబంధు జిల్లా సభ్యులు కరుణాకర్ రెడి తదితరులు పాల్గొన్నారు.

### భూత్పూర్‌లో...

భూత్పూర్, అక్టోబర్ 26: మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రైతులు పట్టణంలోని చౌరస్తాలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు నర్సింహాగౌడ్ మాట్లాడుతూ రైతుబంధు పథకం అమలుపై కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీ ఉత్తం కుమార్‌రెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం రైతుల పొట్టకొట్టడమేనన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరేష్‌గౌడ్, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, ముడా డైరెక్టర్లు చంద్రశేఖర్‌గౌడ్, సాయిలు, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు మనెమోని సత్యనారాయణ, గోప్లాపూర్ సత్యనారాయణ, సురేష్‌గౌడ్, అశోక్‌గౌడ్, గడ్డంరాములు, నర్సిములు, గడ్డం ప్రేమ్‌కుమార్, రమేష్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

### మూసాపేటలో...

మూసాపేట, అక్టోబర్ 26 : మండల కేంద్రంలో రైతులు కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, నాయకుల లక్ష్మీనర్సింహా యాదవ్, కొండయ్య, రఘుపతిరెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాసులు, లక్ష్మణ్, స్వరూప, అంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

### అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 26 : అడ్డాకుల మండ ల కేంద్రంలోని బస్టాండ్ అవరణలో గురువారం రైతుల ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగార్జునరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### కొత్తకోటలో...

కొత్తకోట,అక్టోబరు 26: మండల కేంద్రంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ ఆధ్వర్యంలో రైతులు కాంగ్రెస్ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కనిమెట్టలో ఎంపీపీ గుంతమౌనిక ఆధ్వర్యంలో ఉత్తమ్‌కుమార్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, కొండారెడ్డి, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి ప్రశాంత్, ఆకుల శ్రీను, బాబురెడ్డి, బీంరెడ్డి, సంధ్య, పద్మ, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

### మదనాపురంలో...

మదనాపురం, అక్టోబర్ 26 : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు రైతులతో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో దుప్పల్లి సర్పంచ్ శివశంకర్, ఆయాగ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధ్యతగా విధులు నిర్వర్తించాలి: ఎస్పీ

మాగనూర్, అక్టోబర్ 26: పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. గురువారం ఆయన మాగనూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్టేషన్లో ఫైవ్‌ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. కేసులు పెండింగ్‌లో ఉండకుండా వెంట నే పరిష్కరించాలని, బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, ఏఎస్సై మన్నన్, సిబ్బంది పాల్గొన్నారు.

### చెక్‌పోస్టుల పరిశీలన

కృష్ణ, అక్టోబర్ 26 : మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌ను గురువారం ఎస్పీ యోగేశ్ గౌతమ్ డీఎస్పీ సత్యనారాయణతో కలిసి పరిశీలించారు.

అనంతరం జిల్లా సరిహద్దు కృష్ణ బ్రిడ్జి వద్ద చెక్‌పోస్ట్, చేగుంట చెక్‌పోస్ట్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాసన సభ సందర్భంగా నగదు, మద్యం బంగారం ఇతర విలువైన వస్తువులు రావాణా కాకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికలు సజావుగా కొనసాగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సైలు విజయ్ భాస్కర్, మల్లేశ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.